రైతులు 10 హెచ్‌పీ మోటర్లు వాడరు..

కొడకండ్ల, నవంబర్ 26 : మా గ్రామంలో 10హెచ్‌పీ మోటర్ ఏ రైతుకూ లేదు. ఈ కాంగ్రెసోళ్లు 10హెచ్‌పీ మోటర్లు రైతులు వాడాలనడం విడ్డూరంగా ఉంది. కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంటు ఇస్తాం.. 10హెచ్‌పీ మోటర్లు వాడాలంటూ సోయిలేని మాటలు మాట్లాడుతున్రు. వారికి ఎవుసంపై అవగాహన లేదని అర్థమైంది. ఏ రైతు కూడా 10హెచ్‌పీ మోటరు వాడడు. ఉన్న బావుల్లో 3హెచ్‌పీ, 5హెచ్‌పీ మోటర్లనే ఉపయోగిస్తున్నరు. మూడు గంటల కరెంట్‌తో ఎన్ని ఎకరాలు పారుతుంది. 24గంటల కరెంటు ఉంటే రైతుకు లాభం జరుగుతుంది. ఈ మూడు గంటల కరెంటుతో రైతులకు ఏం జరుగుతుందో కాంగ్రెసోళ్లు చెప్పాలి. వ్యవసాయ తెలువనోడు వ్యవసాయం గూర్చి మాట్లాడితే ఇలానే ఉంటుంది.

ధరావత్ దేవా, చెరువు ముందు తండా, కొడకండ్ల మండలం

రేవంత్‌రెడ్డి మాటలు నమ్మరు..

దేవరుప్పుల, నవంబర్ 26 : ధరణి ఉంటే భూ కబ్జాలు చేయరాదనే ధరణి పోర్టల్‌ను బంగాళాకాతంలో కలుపుతానని రేవంత్‌రెడ్డి అంటుండు. ధరణి రద్దు చేస్తే భూకబ్జాలు మళ్లీ పెరుగుతాయి. ధరణితోని ఎవరి భూములు వాళ్ల పేర ఎక్కినయ్. భూ అమ్మకాలు, కొనుగోళ్లు సులువైనయ్. తిరుగుడు తిప్పల తప్పింది. రైతు వేలిముద్ర పడితేనే భూములు మార్పిడి జరుగుతాయి. ధరణితో రైతుకు ఇదో భరోసా. మళ్లీ కాస్తు కాలం, కౌలుదారు కాలం పెడితే రైతులు ఒప్పుకోరు. ఇదంతా ఎన్నికల జిమ్మిక్కు. కాంగ్రెస్ పార్టీ ఇలాంటివి ఎన్ని కథలు పడ్డా జనం నమ్మరు. కేసీఆర్ పాలన సుభిక్షంగా నడుస్తుంది. కాంగ్రెస్‌కు ఓటేసి ప్రజలు కోరి కష్టాలు తెచ్చుకోరు కదా. రేవంత్ మూడు గంటల కరెంటు మాటతోని రైతులు కాంగ్రెస్‌ను నమ్మకుండా అయ్యింది.

బూత్కూరు అశోక్‌రెడ్డి, రైతు, దేవరుప్పుల

అభివృద్ధికే పాలకుర్తి ప్రజల ఓటు

- పాలకుర్తి ఓటర్లు అత్తాకోడళ్లను అమెరికాకు సాగనంపడం ఖాయం
- జడ్పీటీసీ పల్లా భార్గవీరెడ్డి, ఎంపీపీ సావిత్రి

మాట్లాడుతున్న జడ్పీటీసీ పల్లా భార్గవీరెడ్డి

దేవరుప్పుల, నవంబర్ 26 : పాలకుర్తి ప్రజలు అభివృద్ధికే ఓటుతో పట్టంకడతారని, అమెరికా నుంచి వచ్చిన అమ్మాయికి చోటు దొరకదని జడ్పీటీసీ పల్లా భార్గవీరెడ్డి, ఎంపీపీ బస్వ సావిత్రి అన్నారు. కడవెండి దొడ్డి కొంరయ్య విగ్రహానికి ఆదివారం నివాళులర్పించిన వారు దొడ్డి కొంరయ్య సాక్షిగా మాట్లాడారు. కనీస రాజకీయ అవగాహన లేని ఝాన్సీరెడ్డి, యశస్వినీరెడ్డి దయాకర్‌రావుపై నోటి కొచ్చినట్టు మాట్లాడుతున్నారని, భూకబ్జాకోరు అని సంభోదిస్తున్నారని అన్నారు. అమెరికాలో ఝాన్సీరెడ్డి వ్యాపారమే రియలెస్టేట్, దోచుకోవడం, దాచుకోవడమన్నారు. తప్పిదారి గెలిస్తే తొర్రూరును కబ్జాపెడతారన్నారు. నియోజవర్గాన్ని రేవంత్‌రెడ్డికి అమ్మినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదన్నారు. అమెరికాలో అనేక కేసులు ఎదుర్కొంటున్న ఝాన్సీరె డ్డి అక్కడ ఇమడలేక ఇక్కడ వ్యాపారం చేద్దామని వచ్చిందన్నారు. అత్తాకోడళ్లను అంత సులువుగా ప్రజలు నమ్మరన్నారు. పాలకుర్తి ప్రజలు వారిని అమెరికాకు సాగనంపడం ఖాయమన్నారు. ఆపదలో ఆదుకుంటున్న దయాకర్‌రావుకు పట్టం కడతారన్నారు. ఇటీవల తొర్రూరులో జరిగిన కేసీఆర్ సభ రోజు, శనివారం పాలకుర్తిలో జరిగిన హరీశ్‌రావు సభకు లక్ష చొప్పున జనం రావడం దయాకర్‌రావు విజయం ఖాయమైందనడానికి నిదర్శనమన్నారు.

దివ్యాంగులను అన్ని విధాలా ఆదుకుంటా

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పాలకుర్తిలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, నవంబర్ 26 : పాలకుర్తి నియోజకవర్గంలోని దివ్యాంగులను అన్ని విధాలా ఆదుకుంటానని, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరాలశాఖ మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బషారత్ గార్డెన్‌లో మంత్రి ఎర్రబెల్లికి మద్దతుగా పాలకుర్తి నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ దివ్యాంగులకు గుర్తింపును ఇచ్చి ఆసరాతో వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో దివ్యాంగులకు రూ.4016 నుంచి రూ.6016లు పెంచనుందన్నారు. రాబోయే రోజుల్లో అవసరం ఉన్నా ప్రతి దివ్యాంగుడికి వాహనం అందజేస్తానన్నారు. తన సొంత ఖర్చులతో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు ద్వారా దివ్యాంగులకు ఉచితంగా మోటర్ సైకిళ్లను పంపిణీ చేశానని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాల్లో మొదటి ప్రాధాన్యత దివ్యాంగులకు ఇస్తానన్నారు. దివ్యాంగులు తన గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు మంద ఎల్లయ్య, జిల్లా నాయకులు దిండిగాల్ల వెంకన్న, విజయ్, మద్దికుంట్ల స్వామి, జిలుకర శ్రీనివాస్, గుమ్మడి రాజుల మధు, చిట్యాల సంధ్యారాణి, శివరాత్రి వెంకటేశ్, స్వర్ణ, గాదరి శోభ, వెంకన్న పాల్గొన్నారు.

చక్రాంతండాలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్‌రావు

కాంగ్రెస్‌కు ఓట్లేస్తే ఆగమే

రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్‌రావు

పెద్దవంగర, నవంబర్ 26 : కాంగ్రెస్‌కు ఓట్లేసి అధికారం వారి చేతుల్లో పెడితే ఆగమేనని రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని పోచారం జీపీ పరిధిలోని చక్రాంతండా, భద్రు తండా, బత్తాయితోట తండాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా తండా వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విపక్షాల మోసపూరిత హామీలతో ప్రజలు ఆగం కావొద్దన్నారు. ప్రజా సంక్షేమంతోపాటు అభివృద్ధి చేసే బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలువాలన్నారు. కారుగుర్తుకు ఓటు వేసి మంత్రి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరన్న యాదవ్, ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ నాయకులు మల్లికార్జున చారి, బాలునాయక్, శ్రీను, సారయ్య, యాకన్న, రమేష్, శంకరయ్య, శంకర్‌నాయక్, తండా వాసులు పాల్గొన్నారు.

పారాచూట్ లీడర్లను పాలకుర్తి ప్రజలు నమ్మరు

ఎర్రబెల్లికి విద్యార్థి సంఘాల మద్దతు

పాలకుర్తి, నవంబర్ 26 : పాలకుర్తిలో పారాచూట్ లీడర్లను ప్రజలు నమ్మరని, ప్రజల మధ్యలో ఉండే ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపిస్తారని టీజీవీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేయూ జాక్ చైర్మన్ తిరుపతియాదవ్ తెలిపారు. పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు కేయూ విద్యార్థి, జేఏసీ టీఎఫ్ జేఏసీ, కేయూ జేఏసీ, టీఎస్ జెఏసీ సంపూర్ణ మద్దతు పలికారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముచ్చటగా మూడో సారి వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్య, వైద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలకే ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు.

సమావేశంలో పీడీఎస్‌యూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి టీఎస్ జాక్ స్టేట్ కో-ఆర్డినేటర్ ఇడంపాక విజయ్‌కన్నా, మేడ రంజిత్‌కుమార్, మాచర్ల శరత్‌చంద్ర, గుగులోత్ రాజునాయక్, కొండపాక రాకేశ్‌నాయక్, నేరేళ్ల ప్రశాంత్‌కుమార్, సంపత్, కరుణాకర్, విజేందర్, రాజేందర్, మురళి, సందీప్, జ్ఞానేశ్వర్, వీరునాయక్, మురళీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తిరుపతియాదవ్, నాయకులు

చినమడూరులో ఏకమైన దళితులు

దేవరుప్పుల, నవంబర్ 26 : చినమడూరు ఎస్సీకాలనీలోని దళితులు ముక్తకంఠంతో బీఆర్ఎస్‌కు మద్దతు పలికారు. ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దళితుల సంక్షేమానికి పాటుపడుతున్న కేసీఆర్ వెంటే మేమంతా ఉంటామంటూ జై కొట్టారు. గ్రామంలోని దళితులంతా కారుగుర్తుకు ఓటేసి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ జోగు సోమనర్సయ్య, మండల నాయకులు జేరిపోతుల సాయిలు, మేడ సోమనర్సయ్య, బాషిపాక సోమయ్య, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో పార్టీలో చేరిన గ్రామీణ వైద్యులు

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

రాయపర్తి : మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పలు సంఘాల ప్రతినిధులు స్వచ్ఛందంగా ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు శ్రీనివాస్, మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామానికి చెందిన మరో గ్రామీణ వైద్యుడు శ్రీనివాస్‌లు బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని శివరామపురం (ఆర్‌అండ్‌ఆర్ కాలనీ)కి చెందిన కుక్కల రాజు ఆధ్వర్యంలో పలువురు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల నాయకుడు గుడిపూడి గోపాల్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్యా జగన్‌నాయక్, ఉండాడి సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

జోరందుకున్న ఎన్నికల ప్రచారం

రాయపర్తి : మండలంలోని అవుసులకుంటతండా బాలునాయక్, సుభాష్‌తండాల పరిధిలోని పలు గిరిజన తండాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కోడలు మాలతి మండల బీఆర్ఎస్ నాయకులు నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆమె వెంట మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, ఎంపీటీసీ భూక్యా గోవింద్‌నాయక్, మండల నాయకులు పాల్గొన్నారు.

ఏకేతండాలో ప్రచారం చేస్తున్న మంత్రి దయాకర్‌రావు కోడలు ఎర్రబెల్లి మాలతి

బీఆర్ఎస్ గెలుపు కోరుతూ గాంధీనాయక్ మొక్కులు

అభిమాన్ గాంధీనాయక్

కొడకండ్ల, నవంబర్ 26 : ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలిచి సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని, ఎర్రబెల్లి దయాకర్‌రావు బంపర్ మెజార్టీతో గెలవాలని, గెలిస్తే ఆరు దేవస్థానాల వద్ద ఒక్కో మొక్కు చెల్లించుకుంటానని జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ అభిమాన్ గాంధీనాయక్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అరగుండుతో తిరుమల తిరుపతి దేవస్థానంలో, మిగతా అరగుండు భద్రాచలం సీతారాముల వద్ద, అర గడ్డం వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం వద్ద, మిగతా అర గడ్డం కొండగట్టు అంజనేయ స్వామి వద్ద, అర మీసం యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వద్ద, మిగతా సగం పాలకుర్తి శ్రీ సోమేశ్వరస్వామి వద్ద సమర్పించి పూర్తి మొక్కులు చెల్లించుంటానని తెలిపారు. కేసీఆర్ సీఎం కావాలని, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలువాలని తన కోరికను తెలిపారు. ఇంతకు ముందు తెలంగాణ ఉద్యమ కాలంలో అరగుండు, అరమీసంతో ఉద్యమం చేసిన సంగతి తెలిసిందే.

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

పెద్దవంగర, నవంబర్ 26 : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెంటే ఉంటామని ఆదివారం రాజమాన్‌సింగ్ తండా జీపీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ పటేల్‌నాయక్, ఎంపీటీసీ ర వీందర్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు సోమన్ననాయక్, రాజుయాదవ్ ఉన్నారు.

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు